క్లుప్తంగా

కనికరించారు.. కవర్లు కప్పారు



సాక్షి ఎఫెక్ట్..

భీమారం: మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలోని భోజనశాల పైకప్పుపై వేసిన రేకులు ఈదురుగాలులకు కొట్టుకు పోయాయి. విద్యార్థులు ఇబ్బందులు పడుతుండగా 'మరమ్మతు మరిచారు' అనే శీర్షికన మంగళవారం 'సాక్షి'లో కథనం ప్రచురితం కాగా విద్యార్థుల తల్లిదండ్రులు స్పందించారు. పేరెంట్స్ కమిటీ సభ్యులైన ఆలం బాపు, బూనేని సుధాకర్, కాంగ్రెస్ నాయకులు కొక్కుల నరేష్, పుట్ట రాజేందర్ తాత్కాలికంగా టార్పాలిన్ కవర్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండ చర్యలు తీసుకున్నారు.

లక్ష్మీదేవర బోనాలు

చెన్నూర్‌రూరల్: మండలంలోని సంకారం గ్రామంలో లక్ష్మీదేవర బోనాలు నిర్వహించారు. చెన్నూర్‌లోని గోదావరి నదికి వెళ్లి స్నానాలు ఆచరించి అనంతరం అమ్మవారిని ఊరేగింపుగా గ్రామంలోకి వచ్చి బోనాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు.

బురద రోడ్లపై నాట్లు వేసి నిరసన



నిరసన తెలుపుతున్న మహిళలు, నాయకులు

నెన్నెల: మండలంలోని పొట్యాల గ్రామంలోకి వెళ్లే రోడ్డు బురదమయంగా మారడంతో బీజేపీ మండల అధ్యక్షుడు అంగలి శేఖర్ ఆధ్వర్యంలో గ్రామ మహిళలు వరినాట్లు వేసి నిరసన తెలిపారు. రోడ్డు గుంతలమయంగా మారినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీటీ రోడ్డు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు శైలేందర్‌సింగ్, నెన్నెల మండల ఎస్సీ మోర్చ అధ్యక్షుడు తిరుపతి, నాయకులు మోహన్, మహేందర్, సాగర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన డీపీఎంలు

పాతమంచిర్యాల: జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖలోని సెర్ప్‌లో కొత్త డిస్ట్రిక్ ప్రాజెక్టు మేనేజర్లు మంగళవారం విధుల్లో చేరినట్లు డీఆర్‌డీవో కిషన్ తెలిపారు. ఇక్కడ డీపీఎంలుగా పని చేసిన రమేశ్, వేణు, సంజీవ్ బదిలీపై వెళ్లగా, వారి స్థానంలో డీపీఎంలు సారయ్య, అన్నాజీ, వనజ, రాజుబాయి బదిలీపై వచ్చారు.

'కబ్జా భూముల్లో నుంచి దారి ఏర్పాటు చేస్తాం'

వేమనపల్లి: నీల్వాయి ప్రాజెక్టు ఎడమ కాలువ డిస్ట్రిబ్యూటరీ 5ఆర్ కాలువ ఆక్రమణకు గురైన ప్రాంతాలను ఇరిగేషన్ ఏఈ హరికృష్ణ, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజలింగు పరిశీలించారు. రైతులు, ఇరిగేషన్ అవసరాల కోసం కాలువ వెంట వారం రోజుల్లోగా దారి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

విద్యుత్ తీగకి తగిలి రెండు జీవాలు మృతి

భీమారం: మండలంలోని కొత్తపల్లి గ్రామంలో వ్యవసాయ రంగానికి విద్యుత్తు సరఫరా చేసే విద్యుత్తు లైన్ తీగ తెగి కిందపడగా, దానిని తాకిన రెండు జీవాలు మంగళవారం అక్కడికక్కడే మృతి చెందాయి. బాధితుడు భీమిని మండలం చిన్నగుడిపేటకు చెందిన గోపు కొమురయ్య కాగా, నష్టపరిహారం అందించి ఆదుకోవాలని విద్యుత్తు శాఖ అధికారులను కోరారు.

నేరాల నియంత్రణకే 'కమ్యూనిటీ కాంటాక్ట్'



మాట్లాడుతున్న ఎస్సై శ్వేత

భీమారం: నేరాల నియంత్రణకే గ్రామాల్లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ×కమ్యూనిటీ కాంటాక్ట్≑ ప్రోగాం నిర్వహిస్తున్నట్లు ఎస్సై శ్వేత తెలిపారు. మండలంలోని లంబాడీతండాలో మంగళవారం పోలీసులు ఇంటింటికీ వెళ్లి తనిఖీ నిర్వహించారు. అనుమానాస్పద వ్యక్తుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పలు ఇళ్లల్లో 5లీటర్ల గుడుంబా పట్టుకున్నారు. అనుమతి పత్రాలు లేని ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. కార్యక్రమంలో జైపూర్ ఎస్సై శ్రీధర్, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, డాగ్ స్క్వాడ్‌లతో పాటు పోలీసులు పాల్గొన్నారు.

వరదొస్తే.. రాకపోకలు బంద్!

- రాంనగర్, హన్మాన్‌బస్తీల మధ్య లోలెవల్ వంతెనతో ఇబ్బందులు
- ఏటా వర్షాకాలంలో వరద ముప్పు
- ప్రయాణాలకు తరచూ అంతరాయం
- హైలెవల్ వంతెన నిర్మించాలని ప్రజల వేడుకోలు



రాంనగర్‌వాగుపై కట్టిన లోలెవల్ కల్వర్టు

బెల్లంపల్లి: ద్వితీయ శ్రేణి బెల్లంపల్లి మున్సిపాలిటీ రాంగనర్-హన్మాన్ బస్తీల మధ్య వారధిగా దశాబ్దాల క్రితం వాగుపై లోలెవల్ కల్వర్టు నిర్మించారు. ఏటా వర్షాకాలంలో కల్వర్టుపై నుంచి వరద నీరు ఉప్పొంగి ప్రవహిస్తుండడం, వాగును ఆనుకొని ఇరువైపులా ఉన్న లోతట్టు ప్రాంతాల ఇళ్లలోకి వరద నీరు వచ్చి చేరడం పరిపాటిగా మారుతోంది. ఏళ్ల క్రితం నిర్మించిన కల్వర్టు వల్ల వానాకాలంలో వాహనదారులు, ప్రజలు నానా యాతనకు గురవుతున్నారు. కొత్తగా హైలెవల్ కల్వర్టును నిర్మించాలనే డిమాండ్ బస్తీ ప్రజల నుంచి వస్తున్నా, మున్సిపల్ అధికారులు ఆ దిశగా యోచించడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

గ్రామపంచాయతీ హయాంలో నిర్మాణం..

బొగ్గు గనుల క్షేత్రం బెల్లంపల్లి 1987లో ద్వితీయ శ్రేణి మున్సిపాలిటీగా ఏర్పడింది. అంతకు ముందు చంద్రవెల్లి గ్రామ పంచాయతీలో అనుబంధ గ్రామంగా ఉండేది. బెల్లంపల్లికి చెందిన ఏఐటీయూసీ సీనియర్ కార్మిక నాయకుడు చిప్ప నర్సయ్య చంద్రవెల్లి గ్రామ సర్పంచ్‌గా ఎన్నికయ్యాక రాంనగర్ వాగుపై లోలెవల్ కల్వర్టును నిర్మించారు. గ్రామ పంచాయతీ నుంచి వేరుపడి బెల్లంపల్లి మున్సిపాలిటీగా అవతరించి నేటికి 38ఏళ్ల కాలం కావస్తోంది. ఇన్నేళ్లలో ఏ ఒక్కసారి కూడా కల్వర్టుకు మరమ్మతు చేయించలేదు. దీంతో కల్వర్టుకు ఇరువైపులా కట్టిన పిట్టగోడల పిల్లర్లు క్రమంగా శిథిలావస్థకు చేరి కల్వర్టు ప్రమాదకరంగా తయారవుతోంది.

భారీ వరదలతో ఏటా తిప్పలే...

భారీ వర్షాలు, వరదలు వచ్చిన ప్రతీసారి లోలెవల్ కల్వర్టు మీదుగా రాకపోకలు సాగించడం వాహనదారులు, ప్రజలకు కష్టతరమవుతోంది. ఎగువ ప్రాంతాల్లో వర్షం కురిసిన ప్రతీసారి రాంనగర్ వాగు ఉప్పొంగుతుంది. నిండుగా వరద నీటితో ప్రమాదకరంగా ప్రవహిస్తుంది. వరద నీరు వాగు సమీపంలో ఉన్న ఇళ్లలోకి చొచ్చుకు వచ్చి ప్రజలు ఇబ్బందులు పడటం ఆనవాతీగా వస్తోంది. ఏటా పడుతున్న ఇబ్బందుల నుంచి విముక్తి కలిగించడానికి హైలెవల్ కల్వర్టు నిర్మాణం చేయాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

రాంనగర్, హన్మాన్ బస్తీల మధ్య నిర్మించిన లోలెవల్ కల్వర్టును పరిశీలిస్తాం. కల్వర్టు పరిస్థితి ఏ తీరుగా ఉందో ఇంజనీరింగ్ అధికారులతో అంచనా వేసి, తదుపరి చర్యలు తీసుకుంటాం. నిధుల సాధ్యాసాధ్యాలను పరిగణలోకి తీసుకుని తగిన విధంగా వ్యవహరిస్తాం. త్వరలోనే మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో వెళ్లి కల్వర్టు పరిశీలిస్తాం.

– తన్నీరు రమేశ్, మున్సిపల్ కమిషనర్, బెల్లంపల్లి

సమాచారం

● దరఖాస్తుల ఆహ్వానం

బెల్లంపల్లి/తాండూర్: బెల్లంపల్లి, తాండూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్, స్వీపర్, ఇతర పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతున్నట్లు బెల్లంపల్లి ఎంఈవో పోచయ్య, తాండూర్ ఎంఈవో మల్లేశం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఆసక్తి కలిగిన ఆయా మండలాల మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. అభ్యర్థులు తప్పనిసరిగా 7వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, 2025 జూన్ 30 నాటికి 18నుంచి 45ఏళ్లలోపు వయస్సు కలిగి ఉండాలని, స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయం నుంచి తీసుకున్న నివాస ధృవీకరణ పత్రం, 7వ తరగతి మెమో, బోనఫైడ్ సర్టిఫికేట్, ఆధార్‌కార్డు జతచేసి మండల విద్యావనరుల కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నేటి నుంచి 7వ తేదీ సాయంత్రం 4గంటల వరకు దరఖాస్తు చేసుకోవడానికి తుది గడువు ఉందని పేర్కొన్నారు.

● 9న దేశవ్యాప్త సమ్మె

చెన్నూర్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఈ నెల 9న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రంజిత్‌కుమార్ అన్నారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం వద్ద మంగళవారం సమ్మె కరపత్రాలు ఆవిష్కరించారు.

● నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

శ్రీరాంపూర్: సీసీసీ, నస్పూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు రేగుంట చంద్రశేఖర్, సెక్రెటరీ ఎస్ శ్రీనివాస్‌రావు, కోశాధికారి భీంరెడ్డిలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీసీసీ కార్నర్‌లోని మల్లారెడ్డి ఫంక్షన్ హాల్లో ఉదయం 8గంటలకు ఈ శిబిరం ప్రారంభమవుతుందన్నారు. 50సంవత్సరాలపైబడిన వృద్ధులకు పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆధార్‌కార్డు, రేషన్ కార్డు వెంట తీసుకొని రావాల్సిందిగా సూచించారు.

● 7న పాత వాహనాలకు వేలం

మంచిర్యాలక్రైం: జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయంలోని పాత వాహనాలకు ఈ నెల 7న వేలం నిర్వహించనున్నట్లు స్థానిక ఎక్సైజ్ సీఐ గురువయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన కథనం ప్రకారం ఎక్సైజ్ అధికారులు నిర్వహించిన వివిధ దాడుల్లో, కేసుల్లో పట్టుబడిన 10వాహనాలకు వేలం నిర్వహించనున్నట్లు, ఆసక్తి గల వారు 50శాతం ఈఎండీ రూపంలో చెల్లించాలని తెలిపారు. ఉదయం 10:30కు వేలం ఉంటుందని, పూర్తి వివరాలకు మంచిర్యాలలోని తోళ్లవాగు వద్ద ఉన్న ఎక్సైజ్ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

రేషన్ డీలర్ల కమీషన్ పెంచాలి

మంచిర్యాలటౌన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న మూడు నెలల బియ్యాన్ని ప్రజలకు వంద శాతం పంపిణీ చేసినట్లు మంగళవారం మంచిర్యాల జిల్లా చౌకధరల దుకాణాల డీలర్ల సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు. రేషన్ డీలర్లకు కమీషన్‌ను పెంచి, రూ.5వేల గౌరవ వేతనం ఇవ్వాలని కోరారు.

'మంచిర్యాల'లో డివిజన్ల వివరాలు

44వ డివిజన్: ఎల్ఐసీ కాలనీ నుంచి ఐబీ చౌరస్తా మీదుగా మార్కండేయ గుడి ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రహరీ, లేబర్ ఆఫీస్.

45వ డివిజన్: రాళ్లవాగు బ్రిడ్జి బౌండరీ నుంచి సాయిహనుమాన్ నగర్, ఎస్ఆర్ డీజీ స్కూల్ నుంచి పాతమంచిర్యాల బ్రిడ్జి.

46వ డివిజన్: వైశ్యభవన్, ఎల్ఐసీ కాలనీ రోడ్డు మీదుగా పంచముఖి హనుమాన్ గుడి వైశ్యభవన్.

47వ డివిజన్: బైపాస్ రోడ్డు లారీ అసోసియేషన్ సమీపంలోని రాళ్లవాగు బౌండరీ నుంచి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, మటన్ మార్కెట్, టీటీడీ కళ్యాణమండపం నుంచి కార్తికేయన్ ఆసుపత్రి.

48వ డివిజన్: తెలంగాణ తల్లి విగ్రహం నుంచి కొంత ఇస్లాంపుర భాగం, బెల్లంపల్లి చౌరస్తా మీదుగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం రోడ్డు నుంచి టీటీడీ కళ్యాణ మండపం, ఇన్‌కం ట్యాక్స్ కార్యాలయం నుంచి రాళ్లవాగు బౌండరీ లారీ అసోసియేషన్ భవనం, తెలంగాణ తల్లి విగ్రహం.

49వ డివిజన్: రామాలయం గుడి నుంచి లక్ష్మీ థియేటర్ జంక్షన్ జాతీయరహదారి, బెల్లంపల్లి చౌరస్తా, సంధ్య ఆసుపత్రి, శ్రీలత నర్సింగ్‌హోం మీదుగా రామాలయం గుడి బైపాస్ రోడ్డు.

50వ డివిజన్: అమరవీరుల స్థూపం రాళ్లవాగు బౌండరీ నుంచి బైపాస్ రోడ్డు లక్ష్మీ టాకీస్ చౌరస్తా ట్రినిటీ స్కూల్ మీదుగా తెలంగాణ తల్లి విగ్రహం, శివాలయం గుడి రాళ్లవాగు మజీద్, రాళ్లవాగు బౌండరీ మీదుగా అమరవీరుల స్థూపం.

51వ డివిజన్: రాళ్లవాగు బౌండరీ నుంచి గోదావరి రెసిడెన్సీ లేన్ నుంచి విశాల్‌మార్ట్, ప్రభుత్వ ఐటీఐ కాలేజీ లక్ష్మీ టాకీస్ చౌరస్తా, అమరవీరుల స్థూపం రాళ్లవాగు బ్రిడ్జి.

52వ డివిజన్: ఎఫ్‌సీఐ గోదాం హైటెక్‌సిటీ ఆసియన్ టవర్స్ మీదుగా రైల్వేట్రాక్ కేశవ నగర్, జాఫర్ నగర్ నుంచి వివేకవర్ధిని డిగ్రీ కాలేజీ నుంచి మంచిర్యాల బస్టాండ్, బెల్లంపల్లి చౌరస్తా, లక్ష్మీ టాకీస్ జంక్షన్, ఎఫ్‌సీఐ గోదాం.

53వ డివిజన్: హైటెక్‌సిటీ ఫేస్ 2 రోడ్డు, జాఫర్ నగర్ రోడ్డు నుంచి రైల్వేట్రాక్ బౌండరీ, రైల్వే స్టేషన్ జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల.

54వ డివిజన్: రైల్వే జంక్షన్ పాయింట్ నుంచి గాంధీనగర్, గోపాల్‌వాడ వాటర్ ట్యాంక్ రోడ్డు, సప్తగిరికాలనీ రోడ్ నంబర్ 3రోడ్డు, శ్రీలక్ష్మీ గణపతి గుడి, చర్చి రోడ్డు, రైల్వే ట్రాక్ ఏ క్యాబిన్, రైల్వే జంక్షన్ పాయింట్.

55వ డివిజన్: రైల్వేట్రాక్ నుంచి శ్రీలక్ష్మీ గణపతి టెంపుల్ 60ఫీట్ల రోడ్డు నుంచి సప్తగిరి కాలనీ జంక్షన్ రోడ్డు నంబర్ 3, చర్చి, హమాలివాడ 80 ఫీట్ల రోడ్డు హనుమాన్ సాయి గుడి వెనుక భాగం, అర్కలవాడ రైల్వేగేట్, శ్రీలక్ష్మీ గణపతి టెంపుల్ రైల్వేట్రాక్.

56వ డివిజన్: సప్తగిరికాలనీ రోడ్డు నంబర్ 3, హమాలివాడ రోడ్డు, సూర్యనగర్ రోడ్డు నంబర్ 1ఏ, పోచమ్మ చెరువు, పోచమ్మ టెంపుల్ కమాన్, హమాలివాడ రోడ్డు, హనుమాన్ సాయి టెంపుల్, సప్తగిరి కాలనీ రోడ్డు నంబర్ 3.

57వ డివిజన్: ఓల్డ్ రైల్వే గేట్ నుంచి పోచమ్మ టెంపుల్ కమాన్, ఓల్డ్ వసంత టాకీస్ మీదుగా రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నుంచి ఓల్డ్ రైల్వే గేట్.

58వ డివిజన్: ముఖరం చౌరస్తా అర్జున్‌రావు విగ్రహం నుంచి రైల్వేట్రాక్ అండర్‌పాస్ మీదుగా ఫ్లై ఓవర్ బ్రిడ్జి నుంచి రిలయన్స్ సూపర్ మార్కెట్, మున్సిపల్ ఆఫీస్ రోడ్డు మీదుగా ముఖరం చౌరస్తా.

59వ డివిజన్: టీటీడీ కళ్యాణ మండపం, గాంధీ పార్కు మీదుగా ముఖరం చౌరస్తా అర్జున్‌రావు విగ్రహం వరకు, రిలయన్స్ సూపర్‌మార్కెట్ రోడ్డు నుంచి జాతీయ రహదారి మీదుగా ఐబీ చౌరస్తా నుంచి కార్తికేయ ఆసుపత్రి, హనుమాన్ గుడి, టీటీడీ కళ్యాణ మండపం.

60వ డివిజన్: బెల్లంపల్లి చౌరస్తా కృష్ణ లాడ్జి సీఎంఆర్ షాపింగ్ మాల్, రైల్వేస్టేషన్, రైల్వేట్రాక్, రైల్వే క్వార్టర్స్ నుంచి రైల్వే అండర్ పాస్ ముఖరం చౌరస్తా, గాంధీపార్కు, జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల మీదుగా మాతా పిల్లల ఆసుపత్రి, ఎం కన్వెన్షన్ హాల్, ఆదర్శ మోటార్స్ బెల్లంపల్లి చౌరస్తా.

– మంచిర్యాల టౌన్

పాఠశాలల్లో మౌలిక వసతుల పరిశీలన



విద్యార్థుల సామర్థ్యాలు తెలుసుకుంటున్న డీఈవో

కాసిపేట: మండలంలోని చింతగూడ, వరిపేట ప్రాథమిక పాఠశాలలు, ముత్యంపల్లి జిల్లా పరిషత్ పాఠశాల, కేజీబీవీ, మోడల్‌స్కూల్ వసతీ గృహాలను మంగళవారం జిల్లా విద్యాధికారి యాదయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముత్యంపల్లి జిల్లా పరిషత్ పాఠశాల భవనం పాతది అయినందునా నూతన భవనం మంజూరుకు ప్రయత్నం చేయనున్నట్లు తెలిపారు. ప్రాథమిక పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలించి, పాత వరిపేట పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయుడికి సూచించారు. మోడల్‌స్కూల్ బాలికల వసతి గృహంలో సమస్యలను విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. డీఈవో వెంట మండల విద్యాధికారి వెంకటేశ్వరస్వామి, మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ ఖలీల్, కేజీబీవీ ఎస్‌వో సరిత, తదితరులున్నారు.

సోలార్ ప్లాంట్ స్థల పరిశీలన



స్థలం పరిశీలిస్తున్న డీఆర్‌డీవో కిషన్

దండేపల్లి: మండలంలోని వెల్గనూర్ జీపీ పరిధిలో గల అందుగులపేట శివారులో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా రూ.3కోట్లతో 1 మెగావాట్ విద్యుత్ ఉత్పత్తి చేసే సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం ఎంపిక చేసిన స్థలాన్ని మండల అధికారులతో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు. ఎంపిక చేసిన స్థలంలో చెట్ల పొదల తొలగింపుతో పాటు భూమి చదును కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో ప్రసాద్, ఏపీఎం బ్రహ్మయ్య, ఏపీవో దుర్గదాస్, ఎంఎస్ కోశాధికారి తానుబాయి తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోండి



మాట్లాడుతున్న డెప్యూటీ డీఎంహెచ్‌వో

వేమనపల్లి: వర్షాకాలం గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని డెప్యూటీ డీఎంహెచ్‌వో సుధాకర్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సీలో ఆశ డే సమావేశం నిర్వహిస్తుండగా పాల్గొని ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీ, పీహెచ్‌సీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా కమ్యూనిటీ అధికారి వెంకటేశ్వర్, వైద్యాధికారి రాజేశ్, సూపర్‌వైజర్ అపరంజి, బాపు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణకు మార్కింగ్



మార్కింగ్ పనులు పరిశీలిస్తున్న కమిషనర్ రమేశ్

బెల్లంపల్లి: బెల్లంపల్లి మున్సిపాలిటీలో ప్రధాన రహదారి విస్తరణకు చర్యలు చేపట్టారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది మున్సిపల్ కార్యాలయం వద్ద నుంచి ఏఎంసీ మీదుగా అంబేద్కర్(కాంటా) చౌరస్తా వరకు చేపట్టనున్న రోడ్డు వెడల్పు పనుల కోసం మంగళవారం మార్కింగ్ పనులు నిర్వహించారు. రోడ్డుకు ఇరువైపులా టేప్‌తో కొలిచి మార్కింగ్ వేశారు. ఆయా రోడ్డు పనులను మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేశ్ పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. మున్సిపాలిటీ పరిధి 1వ వార్డు కన్నాల బస్తీలో ఉన్న నర్సరీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. నర్సరీలో పెంచుతున్న మొక్కలను, సంరక్షణ వివరాలను పరిశీలించారు. పక్కనే ఉన్న చిల్డ్రన్స్ పార్క్‌కు వెళ్లారు. పార్క్ నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. నగరవాటికను సందర్శించారు. ఆయా కార్యక్రమాల్లో కమిషనర్ వెంట మున్సిపల్ ఏఈ టీపీబీఓలు, పర్యావరణ ఇంజినీర్, సిబ్బంది ఉన్నారు.

ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు



ఎంసీహెచ్, జీజీహెచ్ వైద్యులను సన్మానిస్తూ...

బెల్లంపల్లి/దండేపల్లి/జైపూర్/తాండూర్/మంచిర్యాలటౌన్: జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ఎంసీహెచ్ వైద్యులు డాక్టర్ కీర్తిశ్రీ, డాక్టర్ ప్రశాంతి, జీజీహెచ్ వైద్యులు డాక్టర్ గిరిబాబు, డాక్టర్ సురేందర్ రెడ్డి, డాక్టర్ శ్రీధర్‌లను లయన్స్ క్లబ్ మంచిర్యాల శాఖ సభ్యులు ఘనంగా సన్మానించారు. సివిల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరీశ్చంద్రారెడ్డి, ఆర్ఎంవోలు, వైద్యులు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. దండేపల్లిలో మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పీహెచ్‌సీలో డాక్టర్ సతీష్, డాక్టర్ వంశీలను శాలువాలతో సత్కరించారు. బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రిలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో డీవైసీఎంఓ డాక్టర్ ఎం.మధుకర్, డీవైఎంఎస్ డాక్టర్ రాజశేఖర్ కు, పోస్ట్ మ్యాన్ గోర్ల పోశమల్లుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. జైపూర్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులను సన్మానించారు. తాండూర్ మండల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బందిని ఘనంగా సన్మానించారు.

చెన్నూర్: చెన్నూర్ సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ సత్యనారాయణతో పాటు వైద్యులను ఆవోపా, సాయి అన్నపూర్ణ వృద్ధాశ్రమ నిర్వాహకులు డాక్టర్స్ డే సందర్భంగా ఘనంగా సన్మానించారు.

జీవో నంబర్ 49రద్దు చేయాలని నిరసన



వేమనపల్లి: నిరసన తెలుపుతున్న టీఏజీఎస్ నాయకులు

వేమనపల్లి/తాండూర్: ఆదివాసీల మనుగడకు ప్రశ్నార్థకంగా మారిన జీవో నంబర్ 49ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. వేమనపల్లి మండలం బుయ్యారం గ్రామంలో, తాండూర్ మండలం నర్సాపూర్ గ్రామంలో మంగళవారం బురదలో నిలబడి కేంద్ర ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. ఆయా కార్యక్రమాల్లో వేమనపల్లిలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు రాజేశ్వరి, జిల్లా నాయకులు శంకర్, మొండి, నాగమల్లు, జయ, దుర్గక్క, కమల, బుచ్చయ్య, తాండూర్‌లో ఆత్రం బాదిరావు, సోయం ప్రభాకర్, బిందర్‌సావ్, జంగు, శ్యాంరావు, భీంరావు, బొజీరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్‌లో 94శాతం ఉత్పత్తి

- ఉత్పత్తిపై వర్షాల ప్రభావం



మాట్లాడుతున్న జీఎం శ్రీనివాస్

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఏరియాలో ఈ ఆర్థిక సంవత్సరం ఉత్పత్తి లక్ష్యంలో 94శాతం సాధించినట్లు శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం జీఎం కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. 16.59లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను 15.54టన్నుల ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. శ్రీరాంపూర్ ఏరియాలో ఇప్పటివరకు 3682మందికి కారుణ్య ఉద్యోగాలు అందజేశామన్నారు. 9న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెకు కార్మికులు దూరంగా ఉండాలన్నారు. సమావేశంలో ఏరియా ఎస్ఓటు జీఎం సత్యనారాయణ, డీజీఎం (పర్సనల్) అనిల్ కుమార్, డీజీఎం(ఐఈడీ) రాజన్న, సీనియర్ పీఓ కాంతారావు, ఎన్విరాన్‌మెంట్ అధికారి హనుమాన్‌గౌడ్ పాల్గొన్నారు.

మందమర్రి ఏరియాలో 69శాతం...



వివరాలు వెల్లడిస్తున్న జీఎం దేవేందర్

మందమర్రిరూరల్: మందమర్రి ఏరియాలో జూన్‌లో 69శాతం బొగ్గు ఉత్పత్తి అయినట్లు ఏరియా జీఎం దేవేందర్ తెలిపారు. మంగళవారం జీఎం ఆఫీస్ ఆవరణలో కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. కేకే–5 గనిలో 17,524టన్నులు, కాసిపేట గనిలో 13,735టన్నులు, కాసిపేట–2 గనిలో 11,450టన్నులు, శాంతిఖనిలో 6,361టన్నులు, కేకే ఓసీలో 1,04,529టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగిందన్నారు. ఎస్వోటు జీఎం విజయప్రసాద్, పర్సనల్ మేనేజర్ శ్యామ్‌సుందర్, ఐఈడీ కిరణ్‌కుమార్, డీవైపీఎం ఆసీఫ్, సివిల్ ఎస్ఈ రాము, సీనియర్ పీవో శంకర్ ఉన్నారు.

'ఇళ్ల పట్టాలివ్వాలి'

మంచిర్యాలటౌన్: సింగరేణి స్థలాల్లో శాశ్వత నివాసం ఉంటున్న వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ వెరబెల్లి నస్పూర్‌లో ఆందోళన చేపడితే, కాంగ్రెస్ నాయకులు ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. జిల్లా బీజేపీ కార్యాలయంలో మంగళవారం బీజేపీ మంచిర్యాల పట్టణ అధ్యక్షుడు అమిరిశెట్టి రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. ఇచ్చిన హామీ మేరకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

■ బొగ్గుబాయి వార్తలు

సమ్మె విజయవంతం చేయండి

శ్రీరాంపూర్: ఈ నెల 9న దేశవ్యాప్త సమ్మెను సింగరేణిలో విజయవంతం చేయాలని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. శ్రీరాంపూర్‌లోని ఓపెన్ కాస్ట్ గనిపై మంగళవారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో నాయకులు మాట్లాడుతూ.. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రం రద్దు చేసిందన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు హెచ్ఎంఎస్ కేంద్ర కమిటీ నాయకులు తిప్పారపు సారయ్య, దుర్గం వెంకటేశ్వర్లు, నామాల శ్రీనివాస్, ఐఎఫ్‌టీయూ నాయకులు డీ బ్రహ్మానందం, మేకల రాములు, ఉద్యోగుల సంఘం నేతలు సమ్ము రాజయ్య, నీరటి రాజన్న పాల్గొన్నారు.

'వైద్య వృత్తి ఉన్నతమైనది'

శ్రీరాంపూర్: అన్ని వృత్తుల్లోకెల్లా వైద్య వృత్తి ఉన్నతమైందని శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్ తెలిపారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఆర్కే 8 డిస్పెన్సరిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీఎం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సింగరేణిలో ఎంతో అనుభవజ్ఞులైన వైద్యులున్నారని, వారు కార్మికుల ఆరోగ్యాల పరిరక్షణ కోసం ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్‌రాజ్‌కుమార్ అందించిన ప్రశంసా పత్రాలను జీఎం చేతుల మీదుగా వైద్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జీఎం సత్యనారాయణ, వైద్యులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

జన్నారం: విద్యారంగ సమస్యలు తెలుసుకొని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా ఎన్ఎస్‌యూఐ కృషి చేస్తుందని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి సోహెల్ షా అన్నారు. మండలంలోని దేవునిగూడ, కిష్టాపూర్ గ్రామాల్లో మంగళవారం ప్రభుత్వ పాఠశాలలను, అంగన్‌వాడీ కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నిర్మల్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజ్మత్ ఖాన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గణేశ్, ఎన్ఎస్‌యూఐ నాయకులు పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక

రామకృష్ణాపూర్: మున్నూరుకాపు సంఘం పట్టణ యువజన కమిటీని మంగళవారం ఎన్నుకున్నట్లు సంఘం అధ్యక్షుడు గాండ్ల సమ్మయ్య తెలిపారు. అధ్యక్షుడిగా ఆర్నె సతీష్, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మికాంత్, గౌరవాధ్యక్షుడిగా వేణుగోపాల్, ఉపాధ్యక్షులుగా భీమ శరత్, అనిల్, సంతోష్, రమేష్, కోశాధికారిగా రాజేందర్ , కార్యదర్శులు గా రాకేష్, శ్రీకాంత్, సా యికుమార్, రవి, సహాయ కా ర్యదర్శులుగా మహేందర్, ప్రణయ్, ప్రచార కార్యదర్శిగా రాజ్‌కుమార్, సోషల్ మీడియా ఇన్ చార్జిగా బాలకృష్ణను ఎన్నుకున్నారు.